తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
6 అక్టోబర్ 2025




## బొంరాస్ పేట, దుద్యాల మండలాలలో

# అడవి పందుల బెడద

### రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న వైనం

### అటవీశాఖ అధికారులు స్పందించాలి : రైతులు



**బొంరాస్ పేట,అక్టోబర్ 5(జనం సాక్షి) :** బొంరాస్ పేట,దుద్యాల మండలాల పరిధిలోని ఆయా గ్రామాలలో అడవి పందులు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.వివరాల్లోకి వెళితే రెండు మండలాల పరిధిలో రైతులు అత్యధికంగా పత్తి,వరి,వేరుశనగ పంటలను సాగు చేశారు.ఇప్పటికే కాపు దశలో ఉన్న పత్తికాయలను, పొట్ట దశలో ఉన్న వరి పంటను అడవి పందులు నాశనం చేస్తున్నాయి.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు క్వింటాలుకు రూ.13,000 నుండి 15,000 వరకు వెచ్చించి వేరుసెనగ విత్తనాలు తెచ్చి పొలంలో నాటితే మొలకెత్తిన దశలోనే అడవి పందులు రైతుల పొలాలలో స్వైర విహారం చేస్తూ పంటను నాశనం చేస్తున్నాయి.ఆరుగాలం సేద్యం చేసి లక్షల పెట్టుబడి పెట్టి రైతులకు అడవి పందుల బెడద ఓ సమస్యగా మారింది.పలువురు రైతులు వినూత్న రూపాలలో అడవిపందుల బెడదను నివారించేందుకు ఒక సౌండ్ సిస్టం ఏర్పాటు చేసి వివిధ ధ్వనులతో కూడిన శబ్దాలను చేస్తూ పంట పొలాల చుట్టూ రాత్రంతా జాగరణ చేస్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి అడవి పందుల బెడద నుండి రక్షించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

**రాత్రుళ్ళు చలి,వర్షానికి తప్పని జాగరణ**



నా పేరు ఎల్లప్ప నాగిరెడ్డిపల్లి గ్రామంలో నాకున్న ఒక ఎకరం పొలంలో వేరుశనగ పంటను సాగు చేశాను. విత్తనం వేసినప్పటి నుండి అడవి పందుల బెడద రోజురోజుకు ఎక్కువ అవుతుంది. రాత్రుళ్ళు చలి, వర్షానికి జాగరణ చేస్తున్నాను.

**అధికారులు స్పందించి అడవి పందుల బెడదను నివారించాలి**



నా పేరు మల్లేష్ యాదవ్ మాది దుద్యాల నేను పొలంలో వేసిన వేరుశనగ, వరి పంటను అడవి పందులు నాశనం చేస్తున్నాయి. అటవీశాఖ అధికారులు స్పందించి అడవిపందుల బెడదను నివారించాలి.

**రూ.40 వేల పెట్టుబడితో వేరుశనగ విత్తనాలు కొనుగోలు చేశాం**



నా పేరు బాపల్లి అంజిలయ్య మాది ఏర్పుమళ్ల రూ.40 వేలతో పెట్టుబడి పెట్టి వేరుశనగ విత్తనాలు తీసుకొస్తే అడవి పందుల బెడద







**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు , మహిళల కార్యకర్తలు శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు , మహిళల కార్యకర్తలు శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.**



## దుర్గామాత నిమజ్జన కార్యక్రమంలో స్కూటర్ లక్కీ డ్రా

**ఘట్కేసర్ ,అక్టోబర్,05 (జనం సాక్షి) :**
ఘట్కేసర్ పాత మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో జగర్లపూడి భవాని శంకర్ ఆధ్వర్యంలో జై భవాని యూత్ అసోసియేషన్, బస్టాండ్ ఎదురుగా గోల్డెన్ యూత్ అసోసియేషన్ ప్రతిష్టించిన దుర్గామాత నిమజ్జనం కార్యక్రమానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని లక్కీ డ్రా స్కూటర్ నీ తీసిన మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్. మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గాయని గాయకులు రమేష్. వీణ. మహేశ్వరి చెయ్ ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా భక్తుల కు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి. బండారి ఆంజనేయులు గౌడ్, శ్రీమతి బండారి వసంత శ్రీనివాస్ గౌడ్, నాయకులు పల్లె విజయ్ గౌడ్, కందకట్ల రాధాకృష్ణారెడ్డి, ఎండి నజీర్. డి కొండ రఘు, రోడ్డ యాదగిరి, పల్లె సంజయ్, వెంకటేశ్వర్లు చారి, ఎమ్ ఎ అనిల్, రామంజి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సోషల్ మీడియా సభ్యులు సిరాజ్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### దొరికిన బంగారం అందచేసి

## మానవత్వం చాటుకున్న సోదరులు



**నిజాంపేట్ సెప్టెంబర్ 5( జనం సాక్షి) :** చాయ్ తాగేందుకు వెళ్ళిన సోదరులకు దొరికిన బంగారు గొలుసును పోలీసులకు అందజేసి మానవత్వ విలువను చాటి చెప్పిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. దుండిగల్, పోలీస్ స్టేషన్ పరిధిలోని పిస్తా హొటల్‌కు సరదాగా చాయ్ తాగేందుకు వెల్లిన ఇద్దరు సోదరులకు రెండున్నర తులాల బంగారు గొలుసు దొరికింది. ఈ ఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గండి మైసమ్మలో ఆదివారం జరిగింది. కుంటాల నవీన్ కుమార్, కుంటాల అనిల్ కుమార్ సోదరులు గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాసరే గడిలో నివాసం ఉంటారు వారికి సమీపంలో ఉన్నటువంటి గండి మైసమ్మ వద్ద ఉన్న పిస్తా హౌస్ లో చాయ్ తాగేందుకు వెళ్లగా వారికి రెండున్నర తులాల బంగారు గొలుసు దొరికింది. ఈ విషయాన్ని గుండ్ల పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారేపల్లి సుధాకర్ కు తెలియజేసారు. మారేపల్లి సుధాకర్ అలాగే సోదరులు కుంటాల నవీన్ కుమార్, కుంటాల అనిల్ కుమార్ కలిసి దుండిగల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డికి బంగారు గొలుసును అప్పగించారు. అనంతరం పోలీసులు గొలుసు పోగొట్టుకున్న వారిని పిలిపించి రెండున్నర తులాల బంగారు గొలుసును అందజేశారు. మానవతా దృక్పథంతో దొరికిన సొమ్మును పోలీసులకు అప్పగించి మానవత్వం చాటుకున్న వారిని పోలీసులు అభినందించారు.



## శుభకార్యాల్లో తండ్రి తనయుడి సందడి

**తాండూరు అక్టోబర్ 5(జనంసాక్షి) :** పట్టణంలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు విఠల్‌రెడ్డి, శ్రీశైల్‌రెడ్డి, ముగ్గురు కలిసి పాల్గొనగా వేడుకల్లో సందడి నెలకొంది. తాండూరు పట్టణంలో వినాయక కన్వెన్షన్‌లో మారేపల్లి వెంకటరెడ్డి మనుమడి డోలరోహణ కార్యక్రమంతో పాటు, సాయిపూర్‌లో రెడ్డిఘనాపూర్ రామకృష్ణ గౌడ్ గృహ ప్రవేశం, కింగ్స్ ప్యాలెస్ లో సూరజ్ సింగ్ ఠాకూర్ మనుమడి డోలరోహణ కార్యక్రమంతో పాటు భవాని ఫంక్షన్ హాల్‌లో ఉదండపూర్ వీరారెడ్డి కుటుంబ శుభకార్యంలో వారు పాల్గొన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి సీనియర్ నాయకులు ఉన్నారు.





## యువత స్వయం ఉపాధి అభినందనీయం: మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

తాండూరు, అక్టోబర్ 5, (జనం సాక్షి)
యువత స్వయం ఉపాధి చేపట్టడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో స్థానిక నాయకులతో కలిసి "చాయ్ చెబుతారా కేఫ్"ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఫ్ నిర్వాహకులు పైలెట్ రోహిత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.సమావేశంలో మాట్లాడుతూ, రోహిత్ రెడ్డి కస్టమర్లను దైవంతో సమానంగా గౌరవించాలని, కేఫ్‌లో శుచిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే, కస్టమర్ల పట్ల సహానుభూతితో నడుచుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, కేఫ్ యాజమాన్యం మరియు తదితరులు పాల్గొన్నారు.




## నిరాశ్రయులు, సంచార జాతులవారికి
# దుస్తులు, ఔషధాలు పంపిణీ



హైదరాబాద్ (జనంసాక్షి) : హైదరాబాద్ మహానగరంలో రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌ల మీద జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతులను గుర్తించి దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేసింది స్కై ఫౌండేషన్. ఈ సందర్భంగా వివిధ రుగ్మతలతో బాధపడుతున్న వారికి ఔషధాలను అందించింది. ప్రమాదాల బారిన పడినవారికి ప్రథమ చికిత్స చేసింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని సేవాసభ్యులు పాల్గొన్నారు.

# దశదిన కర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి





**దోమ అక్టోబర్ 05 జనం సాక్షి :** దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామస్తులు రవి కుమార్ రెడ్డి (సాఫ్ట్ వేర్ ఇంజనీర్ దుబాయ్ లో ) మాత్రుమూర్తి కీ.శే. లక్ష్మమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరమార్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య,దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె.రాజిరెడ్డి,సాగు నీటి సంఘం మాజీ అధ్యక్షులు మధు సుధన్ రెడ్డి,స్థానిక రేషన్ డీలర్ సిద్ధి రాములు, బి ఆర్ ఎస్ యువ నాయకులు బోయిని శివ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాంతం పోరాటం చేసిన వెంకటస్వామి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్ (జనంసాక్షి) : చిన్ననాటి నుంచి మొదలుకొని సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం తపిస్తూ జీవితాంతం పోరాటం చేసిన మహనీయుడు జి. వెంకటస్వామి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

గడ్డం వెంకటస్వామి 96వ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. వెంకట స్వామి 96వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాం అన్నారు. వెంకటస్వామి కేంద్ర మంత్రిగా ,రాష్ట్ర మంత్రిగా, ఉమ్మడి రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ప్రధానంగా కార్మికుల కోసం ఆయన ప్రత్యేకంగా చేసిన కార్యక్రమాలు, సేవలు ఆయన ప్రత్యేకంగా తెచ్చిన చట్టాలు సమాజంలోని తాడిత, పీడిత ప్రజలు కార్మికులకు పెద్ద ఎత్తున ఉపయోగపడ్డాయి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి, మలి దశలో ఆయన చేసిన పోరాటం మరువలేనిది అన్నారు. వారి ఆశయాలను మార్గాలను అనుసరిస్తూ సమాజానికి మనమంతా పునరంకితం కావడమే వెంకటస్వామికి ఘనమైన నివాళు లు అర్పించడమని డిప్యూటీ సీఎం తెలిపారు.

### గంగపుత్ర సంఘం సబ్జీమండి ఆధ్వర్యంలో
# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



హైదరాబాద్ (జనంసాక్షి) :
శ్రీశ్రీశ్రీ మాతా మహంకాళి దేవాలయం శరన్నవరాత్రి ఉత్సవాలు గంగపుత్ర సంఘం సబ్జీమండి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా నిమజ్జన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ డీకే అరుణ హాజరయ్యారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ కమిటీ అధ్యక్షులు గుడుమని చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి కుడుముల విగ్నేష్, మంగలి పల్లి బాల నరసింహ, అల్లే వినోద్ కుమార్, చింత శ్రీకాంత్, గుడిమణి మధుకర్, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు పెద్దలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అకుంఠిత దీక్షతో అక్షర విజయం

### మెడికల్ సీటు సాధించిన విద్యార్థిని
### ఆత్మకూర్ గ్రామానికి గర్వకారణం యాతాకుల కుటుంబానికి మరో విజయతాండవం





హైదరాబాద్ (జనంసాక్షి) : హైదరాబాద్ రాంనగర్ నివాసి, ఆత్మకూర్ గ్రామానికి చెందిన యాతాకుల కుటుంబపు ముద్దుబిడ్డ అక్షర మరో గొప్ప విజయాన్ని నమోదు చేసింది. పట్టుదలతో కృషి చేస్తూ, మెడికల్ ప్రవేశ పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచి, రెండో దశ కౌన్సెలింగ్‌లో మల్లారెడ్డి మెడికల్ కాలేజీ (సిఎంఆర్‌ఎం)లో ఎంబిబిఎస్ సీటు సంపాదించింది. యాతాకుల మంగమ్మ మనుమరాలు–చిన్నప్పటి నుంచే ప్రతిభ, యాతాకుల మంగమ్మ చిన్నకొడుకు అశోక్–ఉపేంద్రల కుమార్తె అక్షర, విద్యాభ్యాసంలో చిన్నప్పటి నుంచే ప్రతిభను ప్రదర్శించింది. కష్టపడి చదువుతూ నీట్ పరీక్షలో 360 మార్కులు, 2,92,382 ర్యాంక్ సాధించి వైద్యవిద్యలో అడుగుపెట్టే అవకాశం సొంతం చేసుకుంది. అక్షర విజయంతో ఆత్మకూర్ గ్రామానికి మరో మెడికల్ సీటు రావడం గ్రామ ప్రజలకు గర్వకారణంగా మారింది. గ్రామ పెద్దలు, బంధువులు, స్నేహితులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, “అక్షర కృషి, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహమే ఈ విజయానికి మూలం” అని అభిప్రాయపడ్డారు. డాక్టరై సమాజానికి సేవ చేయాలన్న అక్షర సంకల్పం. అక్షర మాట్లాడుతూ “నేను సాధించిన ఈ మెడికల్ సీటు వ్యక్తిగత విజయమే కాదు, నా కుటుంబం, నా గ్రామం, నా సమాజం కోసం సాధించిన విజయమని భావిస్తున్నాను. మంచి వైద్యురాలిగా ఎదిగి పేదలకు, గ్రామానికి సేవ చేయడం నా లక్ష్యం” అని తెలిపింది. కుటుంబ సభ్యుల ఆనందం, ప్రజల ఆశీర్వాదాలు, అక్షర సాధనతో యాతాకుల కుటుంబం సంతోషంలో మునిగిపోయింది. కుటుంబసభ్యులు ఆమె మరింత ఎత్తులకు చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు ఆమె విజయాన్ని ఘనంగా స్వాగతిస్తూ, భవిష్యత్తులో డాక్టరుగా వెలుగొందాలని ఆశీర్వదించారు.